


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 11, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

## తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు



- స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు.
- విద్యారంగ సంస్కరణలు, మేడిగడ్డపై లోతైన చర్చ
- పరిపాలన, పథకాల అమలులో పారదర్శకత
- విద్యారంగంలో నూతన సంస్కరణలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం (జూలై 10న) సుదీర్ఘంగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే నిర్ణయం అత్యంత ప్రధానమైనది.

## ఆ సామర్థ్యం ఏఐకి లేదు

### మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ వ్యాఖ్యలు



**అక్షర విజేత, హైదరాబాద్:**

ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఏఐ వినియోగం భారీగా పెరిగిపోయింది. ఇది మంచి విషయమే అయినప్పటికీ.. ఏఐ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో అభద్రతా భావం పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐని వినియోగిస్తున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 ఏళ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. అంతేకాదు కోడింగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని చెప్పారు.

## ఉక్రెయిన్‌కు పేట్రియాట్ క్షిపణులు!



**అక్షర విజేత, హైదరాబాద్:**

ఉక్రెయిన్‌పై రష్యా మిలిటరీ చర్య 1,233వ రోజులో ప్రవేశించింది. పుతిన్ సేనలు, రష్యాపై దాడులు చేసేందుకు అవసరమైతే పేట్రియాట్ క్షిపణులు ఇస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించటంతో సంక్షోభం మరోమలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్నాయి. కీలక ఆయుధ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించి కొద్ది రోజులు కూడా గడవక ముందే మిలిటరీ సరంజామా పంపుతున్నట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. ఈ పరిణామం జరగ్గానే, బుధ, గురువారాల్లో రష్యన్ సేనలు పెద్దఎత్తున

### గుజరాత్‌లో ప్రమాదాలకు కారణం

## బీజేపీ అసమర్థపాలనే



## ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

**సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు

## తక్కువ పని గంటలు..ఎక్కువ ఉత్పత్తి

- జపాన్‌లో నాలుగు రోజుల పని
- 40 శాతం పెరిగిన ఉత్పాదకత
- మైక్రోసాఫ్ట్ ప్రయోగం 92 శాతం ఉద్యోగుల సంతృప్తి



**ఎడిటర్ డా॥అనిల్ కుమార్**

సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన దేశాలు తమ కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే.. దీనికి భిన్నంగా భారత్‌లో కార్మికులపై పని గంటలను మరింత పెంచుతూ బానిసలను చేసే ప్రయోగాలు ముమ్మరం చేస్తున్నారు. జపాన్‌లో దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ పని గంటల తగ్గింపు ప్రయోగంతో భారీగా ఉత్పత్తి పెరిగింది. మైక్రోసాఫ్ట్ 2019 ఆగస్టులో "వర్క్-లైఫ్ ఛాయిస్ ఛాలెంజ్ సమ్మర్ 2019" అనే ప్రయోగాన్ని జపాన్‌లో నిర్వహించింది. ఇందులో ఉద్యోగులకు వారానికి నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేసింది. ఐదవ రోజు పైగా చెల్లింపు సెలవుగా ఇచ్చింది. ఈ ప్రయోగం 2,300 మంది ఉద్యోగులపై నిర్వహించబడింది.



## లక్షల కోట్ల ప్రజాధనం వృథా

**అక్షర విజేత, హైదరాబాద్:**

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నాణ్యతలేని నిర్మాణాలు సామాన్య ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. లోపభూయిష్టమైన నిర్మాణాలు చేపడుతూ..పరివేక్షణ లోపంతో లక్షల కోట్ల ప్రజల ధనం వృథా చేస్తుంది ఆ రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వం. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ప్రచార్భాటాలు తప్పా..పాలనలో మార్పు లేదని పెద్దయెత్తున విమర్శలు వస్తున్నాయి.



## సీఎంగా ఐదేళ్లూ నేనే..

**అక్షర విజేత, హైదరాబాద్:**

కర్నాటకలో సీఎం మార్పు వ్యవహారంపై కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై సీఎం సిద్ధరామయ్య క్లారిటీ ఇచ్చారు. కర్ణాటకలో సీఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనన

# ఆ సామర్థ్యం ఏఐకి లేదు

ఓ ఇంటర్వ్యూలో బిల్‌గేట్స్ మాట్లాడుతూ.. 'కృత్రిమ మేధ అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుంది. ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు (ఏఐ) అలా చేయలేవు' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా కోడింగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదని.. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.

# కెనడాలో రెండు విమానాలు ఢీ.. కేరళ యువ పైలట్ మృతి



**అక్షర విజేత,ఢిల్లీ:**

కెనడాలో రెండు శిక్షణ విమానాలు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువ పైలట్లు మరణించారు. ఒకరు భారత సంతతికి చెందిన 23 ఏళ్ల విద్యార్థి అని టొరంటోలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. అతడు కేరళకు చెందిన శ్రీహరి సుకేశ్‌గా వెల్లడించింది. మరణించిన మరో పైలట్ 20 ఏళ్ల కెనడియన్ పౌరుడు సవన్నా మే రోయెస్‌గా గుర్తించారు.

సుకేశ్ కొచ్చిలోని త్రిప్పునితురలో గల స్టాట్యూ న్యూ రోడ్ నివాసి. అతడు హార్వ్ ఎయిర్ పైలట్ శిక్షణ స్కూల్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. అయితే, మంగళవారం తెల్లవారుజామున టేకాఫ్, ల్యాండింగ్‌లను ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు శిక్షణ స్కూల్ అధ్యక్షుడు ఆడమ్ పెన్నర్ తెలిపారు. ఒకే సమయంలో ల్యాండ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు.

# గుజరాత్‌లో ప్రమాదాలకు కారణం బీజేపీ అసమర్థపాలనే

**అక్షర విజేత,ఢిల్లీ:**

బీజేపీలో నెలకొన్న నాయకత్వ లోపం, అసమర్థ పాలన వల్లనే అన్ని రకాలుగా అవినీతి పెరిగిపోయిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాలనలో ఉదాసీనత పెరిగిపోవడం మూలంగానే గుజరాత్‌లో వంతెన కూలడం, అంతకుముందు అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం వంటి విషాద ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ ఉదాసీనత ఇలాగే కొనసాగితే సమయం వచ్చినపుడు ప్రజలే తగిన గుణపాఠ చెబుతారని ఖర్గే సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. బుధవారం గుజరాత్‌లోని వడోదర జిల్లాలోని గంభీర వంతెనలో ప్రధాన భాగం కూలిపోవడంతో కొందరు చనిపోయారు. గత నెలలో అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 240 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఖర్గే వరుస ప్రమాద ఘటనలపై స్పందించారు. దేశంలో ప్రమాదాలు సర్వసాధారణంగా మారిపోయాయి. రైలు ప్రమాదాలు, వంతెనలు కూలిపోవడం, విమాన ప్రమాదాలు ఇలా వరుసగా ప్రజల్లో బీజేపీ పాలన అంటే భయం పెరుగుతోంది. తాజాగా వంతెన కూలిన ఘటన గురించి తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యాయి. 12 మంది వరకు చనిపోవడం విషాదం. ప్రమాదానికి మూడేళ్ల నుంచే వంతెన పరిస్థితి దారుణంగా ఉందని, మరమ్మతులు చేయాలని చెప్పినప్పటికీ, చర్యలు తీసుకోలేదు. 2021 నుంచి ఇప్పటివరకు గుజరాత్‌లో ఏడు వంతెన ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఖర్గే పోస్ట్‌లో పేర్కొన్నారు.

**పెరిగిన మృతుల సంఖ్య**

గుజరాత్‌లోని వడోదరలో వంతెన కూలి వాహనాలు నదిలో పడిపోయిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గురువారం మరో నలుగురి మృతదేహాలు లభ్యం కావడంతో మృతుల సంఖ్య 15కు చేరిందని అధికారులు వెల్లడించారు. ఇంకా మరో నలుగురి ఆచూకీ దొరకాల్సి ఉంది. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎన్?డీఆర్?ఎఫ్ వెల్లడించింది.

# సీఎంగా ఐదేళ్లూ నేనే

కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు."సీఎంగా నేను ఐదేళ్లూ ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన విడుదల చేశాను. ఆ సమయంలో డీకే శివకుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని ఆయనే అన్నారు" అని పేర్కొన్నారు.

# లక్షల కోట్ల ప్రజాధనం వృథా

అందుకు ఇటీవల జరిగిన సంఘటనలే అద్దంపడుతున్నాయి.బీజేపీ పాలిత మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో నిర్మించిన 90 డిగ్రీల రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , పాములా మెలికలు తిరిగిన వంతెన ఇటీవలే దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసి విషయం తెలిసిందే.భోపాల్‌లో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లో 90 డిగ్రీల మలుపు ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 648 మీటర్ల పొడవు, 8.5 మీటర్ల వెడల్పుతో రూ.18 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. దీనిపై ప్రయాణించే వాహనాలు ఒకేసారి 90 డిగ్రీల మలుపు తిరిగితే, ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భోపాల్‌లోని ఐష్‌బాగ్ రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, సుదీర్ఘ సమయం వేచి ఉండవలసిన అవసరాన్ని నివారించడం కోసం ఈ వంతెనను నిర్మించారు.భోపాల్‌లోని సుభాష్ నగర్‌లో రెండేళ్ల కిందట ఈ పాములా మెలికలు తిరిగిన రైల్వే ఓవర్ బిడ్జిని నిర్మించారు. దాదాపు రూ.40 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ వంతెన నిర్మాణంలో ఇంజినీర్ల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వంతెనపై డివైడర్లు సైతం సరిగా లేవు. అంతేకాదు కేవలం ఎనిమిది గంటల్లోనే రెండు ప్రమాదాలు సంభవించాయి. దీంతో దీని నిర్మాణం, భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.తాజాగా ప్రధాని మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఘోర దుర్ఘటన జరిగింది. వడోదర జిల్లాలోని పద్రా పట్టణ సమీపంలోని గంభీర అనే వంతెన బుధవారం ఉదయం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో మహిసాగర్ నదిలో పడి చిన్నారి సహా 11 మంది మృతి చెందారు. గంభీర బ్రిడ్జి 1985లో ప్రారంభమయ్యిందని గుజరాత్ మంత్రి రుషికేశ్ పటేల్ తెలిపారు. అయితే, వర్షాకాలం వచ్చినప్పటికీ.. బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అందుకే బ్రిడ్జి కూలిపోయిందని చెప్తున్నారు.గుజరాత్‌లో వంతెనలు కూలడం నిత్యకృత్యంగా మారిందని, మోర్బీ బ్రిడ్జి దుర్ఘటనలో 141 మంది మరణించినప్పటికీ, అధికారుల్లో ఏ మాత్రం చలనం రావట్లేదని మండిపడుతున్నారు. గుజరాత్‌లో 2021 డిసెంబర్ నుంచి మూడు నెలలకొకటి చొప్పున అన్నట్టు గడిచిన నాలుగేండ్లలో 14 వంతెనలు కూలిపోయాయి.

# తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ ఆమోదం తెలపగా, ఈ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు మీడియాకు వెల్లడించారు.హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30 లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉండటంతో, ఈ బీసీ కోటా అంశం వేగంగా ముందుకు కదిలింది.

**పరిపాలన, పథకాల అమలులో పారదర్శకత**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 19 క్యాబినెట్ సమావేశాలు నిర్వహించిందని, ఈ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి, 321 అంశాలకు ఆమోదం తెలిపినట్లు మంత్రులు వివరించారు.క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాల్లో 96 శాతం ఇప్పటికే అమలు చేశామని పేర్కొన్నారు, ఇది ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, వేగానికి నిదర్శనంగా అభివర్ణించారు.ఇకపై ప్రతి రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తదుపరి సమావేశం ఈ నెల 25న జరగనుందని వెల్లడించారు.

**విద్యారంగంలో నూతన సంస్కరణలు:**

విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో రెండు విద్యా సంస్థలైన అమిటీ, సెంచరీ రిహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్‌లను విశ్వవిద్యాలయాలుగా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపింది.ఈ కొత్త యూనివర్సిటీల్లో తెలంగాణ విద్యార్థుల కోసం 50 శాతం సీట్లు కేటాయించాలనే నిబంధనను కూడా పొందుపరిచారు. దాంతో స్థానిక విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఎక్కువ అవకాశాలు లభిస్తాయి.

**మేడిగడ్డ బ్యారేజీపై లోతైన చర్చ:**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మత్తులకు సంబంధించి జాతీయ జలసంరక్షణ సంస్థ ( విజిలెన్స్ నివేదికలపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఈ నివేదికలు మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో తీవ్రమైన లోపాలను ఎత్తి చూపిన నేపథ్యంలో, ప్రాజెక్టు భద్రత, నిర్వహణపై లోతుగా సమీక్షించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఈ బ్యారేజీలను నిర్మించిందని, క్యాబినెట్ ఆమోదం లేకుండానే నిర్మాణం జరిగిందని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఈ అంశంపై మరింత పారదర్శకత కోసం అప్పటి క్యాబినెట్ సమావేశాల మినిట్స్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు.

**ఇతర కీలక అంశాలు:**

సమావేశంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, గోశాలల నిర్మాణం, మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు వంటి పలు ఇతర అంశాలపై కూడా చర్చించారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తిచేశామని మంత్రులు వెల్లడించారు. రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనగా, బీసీల జనాభా 46.25 శాతంగా నమోదైనట్లు గత నివేదికలు సూచిస్తున్నాయి. ఈ సమగ్ర కులగణన నివేదిక భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు కీలకమవుతుందని భావిస్తున్నారు.

# తక్కువ పని గంటలు..ఎక్కువ ఉత్పత్తి

ఫలితంగా ఉత్పాదకత 40 శాతం పెరిగింది. ఇది "లెస్ టైమ్, మోర్ అవుట్‌పుట్ (తక్కువ సమయం, ఎక్కువ ఉత్పత్తి)" సూత్రాన్ని రుజువు చేసింది. ఈ కార్యక్రమం జపాన్‌లోని సుదీర్ఘ పని గంటల సంస్కృతిని సవాలు చేయడానికి రూపొందించింది. ఇక్కడ "కరోషి" (అధిక పని వల్ల మరణం) ఒక తీవ్రమైన సమస్యగా ఉండటంతో మైక్రోసాఫ్ట్ ఈ కొత్త విధానాన్ని ప్రయోగించింది.

**సమావేశాలకు కోత..**

దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ ప్రయోగ వివరాలు.. ఉద్యోగులకు శుక్రవారాలు సెలవు ప్రకటించారు. అలాగని వారి జీతంలో ఎటువంటి కోత పెట్టలేదు. సమావేశాలను 30 నిమిషాలకు పరిమితం చేశారు. ఆన్‌లైన్ సమావేశాలను ప్రోత్సహించడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. ఫలితంగా సమావేశాల సంఖ్య 46 శాతం తగ్గింది. ఉద్యోగులు పనిలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. సగటు ఉద్యోగి ఉత్పాదకత, అమ్మకాలు 39.9 శాతం పెరిగింది. విద్యుత్ వినియోగం 23.1 శాతం తగ్గింది. కాగితం ముద్రణ 58.7 శాతం తగ్గడంతో పర్యావరణ ప్రయోజనాలు పెరిగాయి.

**ఉద్యోగుల్లో సంతోషం..**

మైక్రోసాఫ్ట్ చేపట్టిన ఈ ప్రయోగంలో 92.1 శాతం మంది ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పని వారాన్ని ఇష్టపడినట్లు తెలిపారు. ఇది వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌ను మెరుగుపరిచింది. ఈ విధానం ఉద్యోగుల మానసిక ఒత్తిడిని తగ్గించింది.

అదే బాటలో ఇతర కంపెనీలు..

జపాన్‌లో సాంప్రదాయకంగా ఎక్కువ పని గంటలు, అధిక పని ఒత్తిడి సాధారణంగా ఉంటుంది. 2016 గణాంకాల ప్రకారం.. జపాన్‌లో 20 శాతం ఉద్యోగులు వారానికి 49 గంటలకు పైగా పని చేసేవారు. ఇది అమెరికా పని గంటలతో పోల్చితే 16 శాతం, ఫ్రాన్స్‌లోని పని గంటలతో పోల్చితే 12 శాతం ఎక్కువ. పని ఒత్తిడితో ఆత్మహత్యలు చోటు చేసుకునేవి. దీంతో అక్కడి ప్రభుత్వం 2019లో "వర్క్ స్టైల్ రిఫార్మ్" చట్టాలను అమలు చేసింది. ఓవర్‌టైమ్‌ను పరిమితం చేయాలని, సెలవులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. మైక్రోసాఫ్ట్ జపాన్ ఈ ప్రయోగాన్ని శాశ్వతంగా అమలు చేయడానికి పరిశీలిస్తోంది. ఇతర జపనీస్ కంపెనీలు కూడా ఈ మోడల్‌ను అనుసరించాలని భావించాయి. ఈ ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు నాలుగు రోజుల పని వారాన్ని పరీక్షించడానికి ప్రేరణగా నిలిచాయి. ఇది ఉత్పాదకత, ఉద్యోగుల శ్రేయస్సును మెరుగుపరుస్తుందని చూపింది.

**భారత్‌లో బానిస వ్యవస్థకు బాటలు..**

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే భారత్‌లోని మోడీ సర్కార్ భిన్నమైన నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. ఇక్కడి బీజేపీ ప్రభుత్వం కార్మికులపై మరింత పని గంటలు, భారం పెంచి బానిసలుగా మార్చే విధానాలను ప్రవేశపెట్టడం ఆందోళనకరం. సాధారణంగా శాస్త్ర, సాంకేతిక పురోగతి మూలంగా 8గంటల పని, 7గంటలు, 6గంటల పనిదినంగా మారాలి. దీనికి భిన్నంగా 10, 12, 14 గంటలంటూ సమయాన్ని పెంచే కుయుక్తులు జరుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వారు ఏకంగా వారానికి 70గంటలు పనిచేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ పరిణామాలు 8 గంటలు పని విధానం హక్కును గుంజుకునే ప్రయత్నాల్లో భాగమేనని కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళనకు దిగుతోన్న విషయం తెలిసిందే.

# ఉక్రెయిన్‌కు పేట్రియాట్ క్షిపణులు!

డ్రోన్లు, క్షిపణులతో ఉక్రెయిన్‌పై దాడులు జరిపాయి. మరోవైపున శాంతిచర్చలకు చొరవ చూపేందుకు పోప్ లియో సుముఖంగా ఉన్నారని ఆయనను కలిసిన తర్వాత జెలెన్‌స్కీ ప్రకటించాడు. వివిధ ప్రాంతాలపై దాడులు కొనసాగిస్తున్న రష్యా కొత్తగా మరికొన్ని ప్రాంతాలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నట్లు ప్రకటించింది. పుతిన్ వ్యవహార శైలితో తాను సంతోషంగా లేనని మంగళవారం నాడు మంత్రివర్గ సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించాడు. పుతిన్ గురించి నోరుపారవేసుకున్న ట్రంప్ తీరును తాము పట్టించుకోవటం లేదని రష్యా స్పందించింది. గురువారం నాడు రోమ్ నగరంలో ఉక్రెయిన్ స్వస్థత సమావేశం జరగటానికి ముందు జెలెన్‌స్కీ ఇటలీలో ట్రంప్ ప్రతినిధి కెయిత్ కెలోగ్‌తో సమావేశం సందర్భంగా రష్యా దాడులను తీవ్రం కావించింది. పోప్ లియోను రెండు నెలల్లోనే జెలెన్‌స్కీ రెండుసార్లు కలిశాడు.

పోరు ఇంకా కొనసాగుతుండగానే ఉక్రెయిన్ పునరుద్ధరణ పథకాలు దానికి అవసరమైన పెట్టుబడులు, దానిలో పాలుపంచుకొనే దేశాలు, నిర్మాణ సంస్థల గురించి పశ్చిమదేశాలు వాణిజ్య చర్చలు జరపనున్నాయి.రాజకీయ, వాణిజ్యవేత్తలు దీనిలో భాగస్వాములు కానున్నారు. ఇల్లు కాలుతుంటే బొగ్గులేరుకొనేందుకు చూడటం తప్ప మరొకటి కాదు. నాటో కూటమి దేశాలు అనుసరించిన వైఖరి కారణంగానే ఉక్రెయిన్ సంక్షోభం అన్నది తెలిసిందే. దాన్ని ముగించాల్సిన బాధ్యత కూడా వారి మీదే ఉంది. దాన్ని పక్కనపెట్టి దాదాపు ఆరువందల బిలియన్ డాలర్లతో తిరిగి ఉక్రెయిన్‌ను బాగుచేస్తామని ఆ కాంట్రాక్టులను కూడా తమకే ఇవ్వాలని కోరుతున్నారంటే ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉంటుందా?తమపై పోరుకు పుతిన్‌కు చైనా మద్దతు ఇస్తున్నదని జెలెన్‌స్కీ ఆరోపించాడు. పౌరులకు హానికలింగే మందుపాతరలను అమర్చకూడదన్న అట్టావా ఒప్పందం నుంచి వైదొలిగిన ఉక్రెయిన్ పౌరులను బలితీసుకుం టున్నదని రష్యా విమర్శించింది.తమ దగ్గర ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నం దున ఉక్రెయిన్‌కు పంపలేమని, కొద్ది రోజులు నిలుపుదల చేస్తున్నట్లు పెంటగన్ ప్రకటించిన వారం తర్వాత పునరుద్ధరించటం వివాదాన్ని పరిష్కరించాలనే చిత్తశుద్ధి అమెరికాకు లేదన్నది స్పష్టం. మీరు గనుక ఉక్రెయిన్ మీద దాడి చేస్తే నేను మాస్కో మీద బాంబులు వేయిస్తానని పుతిన్‌తో మాట్లాడినపుడు ట్రంప్ బెదిరించాడన్న వార్త గుప్పుమన్నది. అయితే వారి మధ్య ఆ సంభాషణ ఎప్పుడు జరిగిందో, అది నిజమో కాదో నిర్ధారణ కాలేదు గానీ, ఆధునిక ఆయుధాలను ఇస్తాన్న ట్రంప్ మాటలు దాన్ని నిర్ధారిస్తున్నాయి.కొద్ది వారాల క్రితం రష్యా భూభాగంలో ప్రవేశించి అనేకచోట్ల ఉక్రెయిన్ జరిపిన దాడుల వెనుక అమెరికా హస్తం లేదని మెడమీద తలకాయ ఉన్నవారెవరూ చెప్పరు.అధికారానికి వచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరిస్తానని ట్రంప్ చెప్పాడు. పుతిన్‌తో నేరుగా మాట్లాడాడు. 'రష్యాకు రాయితీలు ఇవ్వాల్సిందే, కొన్ని ప్రాంతాలు వదులుకోవాల్సిందే, మేం 350 బిలియన్ డాలర్లు ఇచ్చినా యుద్ధంలో గెలిచేది లేదు చచ్చేది లేదని' జెలెన్‌స్కీతో చెప్పాడు. అతగాడిని మంచి హాస్యనటుడు అంటూనే ఎన్నికలు జరపని నియంత అన్నాడు. ఓవల్ కార్యాలయంలో అవమానించాడు. రష్యాను ఖండిస్తూ ఐరాసలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకించాడు. ఐరోపా దేశాలన్నీ ఈ తీరును చూసి నిజంగానే ట్రంప్ తమను వదిలి పుతిన్‌తో చేతులు కలిపి ఉక్రెయిన్‌ను అప్పగిస్తాడా అన్నంతగా భయపడ్డాయి. చివరికి భద్రతా మండలిలో రష్యామీద ఎలాంటి విమర్శలు లేని తీర్మానానికి మద్దతు ఇచ్చాయి. ఈలోగా ఉక్రెయిన్‌లోని విలువైన ఖనిజాలున్న ప్రాంతాన్ని తమకు అప్పగించాలని అమెరికా రాయించుకొని ఒప్పందం చేసుకుంది. తర్వాత జరిగిన పరిణామాలను చూస్తే అసలు వాటికోసమే ట్రంప్ ఇంతనాటకం ఆడాడా అన్న సందేహాలు కలిగాయి. ఇప్పుడు ఉక్రెయిన్‌కు పెద్దమొత్తంలో కీలక ఆయుధాలు ఇచ్చేందుకు ఆమోదముద్ర వేశాడంటే పోరును మరింతగా కొనసాగించేందుకు పూనుకున్నాడన్నది తేటతెల్లమైంది. ఇలాంటి ఉన్మాదులను సభ్యసమాజం గట్టిగా వ్యతిరేకించాలి.

# ఐ.టి.ఐ శిక్షణతో విరివిగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐటిఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటిఐలలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు,



ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐటిఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐటిఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ట్రక్టర్ లు ఉన్నారు.

# గురు పౌర్ణమిపర్వదిన సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు.!

## భక్తులకు అన్నదానం నిర్వహించిన మొగుడంపల్లి ఉమారాణి భాస్కర్ పుణ్య దంపతులు!!





అక్షర విజేత ,శివంపేట.

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, స్థానిక మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కొడకంచి రవి గౌడ్, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల%శీ% కోటమర్పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గుండ్ల మర్పల్లి పాండు బార్య విజయమ్మ మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబంకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వారి కుటుంబం కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ రఘుపతి రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో బి రాచయ్య బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జైహింద్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీశైలంగౌడ్,కావలి రాహుల్, పులిపిరి దశరథ్, రవి, బుక్క జీలాని,నజీర్ మియా ,రాజు, ప్రవీణ్,మొగులయ్య, ప్రభు, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినందుకు కోట మర్పల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ తరపున శ్రీకాంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐలుగా పదవి బాధ్యతలు చేపట్టిన రఘుపతి, ప్రేమ్ దీప్



అక్షర విజేత గజ్వేల్

గజ్వేల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐలుగా పదవి బాధ్యతలు చేపట్టిన రఘుపతి, ప్రేమ్ దీప్ గురువారం రోజు ఐపీఎస్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత మెరుగుపరిచి వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలకు వెళ్ళేటట్లు షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.



# గురుపూర్ణిమ సందర్భంగా శ్రీ సాయిబాబ మందిరంలో ప్రత్యేక పూజలు

ఎంపీ చామల కుమార్ రెడ్డితో పాటు పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గురుపౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ శ్రీ సాయిబాబ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రేస్ నాయకులు కొత్త కుర్మ శివకుమార్, సైదయ్య, మహేష్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో ఘనంగా గురుపౌర్ణమి

వైభవంగా శ్రీ వనదుర్గాభవానీ మాత పల్లఖీ సేవ



అక్షరవిజేత,పాపన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా గురువారం రాత్రి వనదుర్గాభవాని మాత అమ్మవారి పల్లఖీ సేవ అంగరంగవైభవంగా జరిగింది. ఆలయ గర్భాలయంలో మూలవిరాట్– ఉత్సవమూర్తి అమ్మవారలకు ఆలయ అర్చకులు విశేష పూజలు, కుంకుమార్చన, విశేషాలంకరణ పౌర్ణమి పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారికి పట్టువస్త్రాలు ను సమర్పించి, అర్చకులు అమ్మవారి ని అత్యంత సుందరంగా అలంకరించి మెడలో హారాలను వేసి పల్లకిలో ప్రతిష్టించారు. అనంతరం అమ్మ వారికి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పల్లఖీని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తుల జయ జయధ్వానాలు,వేద బ్రాహ్మణ మంత్రోచ్ఛారణల మధ్య అమ్మ వారి పల్లఖీ సేవ ప్రారంభం కాగా ఆలయ సిబ్బంది, భక్తులు పల్లఖీ ని మోస్తూ, సేవలో పాల్గొంటూ వన దుర్గాదేవి ఉత్సవమూర్తి అమ్మవారిని మాడవీధులలో దివిటీల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆలయం నుండి రాజగోపురం మీదుగా అమ్మ వారిని మాడ వీధుల్లో పల్లఖీ సేవను భక్తుల జయ జయ ద్వానాల మధ్య వన దుర్గమ్మకు జై.. జై..అంటూ భక్తులు పిక్కటిల్లేలా భక్తి తన్మయం తో నినదించారు. పల్లఖీ సేవలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, శ్యామ్ రాజ్,ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, రవికుమార్, ఆలయ అర్చకులు ఆర్ శంకర్ శర్మ, పార్థీవ శర్మ, మురళీధర్ చారీ, రాజశేఖర్, రామారావు, పవన్, నాగరాజు శర్మ ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున హాజరై పల్లకీసేవలో పాల్గొన్నారు.



# వర్షంతో కూలిన మాజీ సర్పంచ్ ఇల్లు

కొమురయ్య ను ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు

అక్షర విజేత: చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షానికి, మాజీ సర్పంచ్ కట్ల కొమురయ్య నివసిస్తున్న ఇంటి గోడలు పైకప్పు కూలిపోవడంతో ఆశ్రయం కోల్పోయారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ గతంలో ఐదు సంవత్సరాలు సర్పంచిగా నిజాయితీగా గ్రామ ప్రజలకు పాలన అందించాననీ కానీ ఇప్పుడు నా పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. గతంలో ప్రభుత్వం ద్వారా ఇచ్చినటువంటి ఇంట్లో ఇన్ని రోజులు జీవనం కొనసాగించాను కానీ రాత్రి కురిసిన వర్షానికి నా ఇల్లు ఉండటానికి పనికిరాకుండా కూలిపోయిందని వాపోయారు. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం తనను ఆదుకోవాలనీ వేడుకున్నారు.నిజాయతీగా గ్రామానికి సేవచేసిన మాజీ సర్పంచ్ కొమురయ్యను ప్రభుత్వం ఆదుకొని ఇల్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు.



# వన మహొత్సవంలో భాగంగా మొక్కలు నాటిన 19వ డివిజన్ కార్పొరేటర్

అక్షర విజేత ఖమ్మం:-


వన మహొత్సవంలో భాగంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ మొక్కలు నాటడం జరిగినది. ఈ వన మహొత్సవంలో హార్టికల్చర్ మేడం రాధిక , సూపర్వైజర్ ఎం. నాగేశ్వరరావు, రిటైర్డ్ ఎంప్లాయ్ కే. వెంకటరెడ్డి, పెద్దలు ఎం. శంకర్ రెడ్డి, శివ రెడ్డి, పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావుని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

అక్షర విజేత భద్రాద్రి కొత్తగూడెం:

కరకగూడెం మండలంలో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ నిన్న పరమపదించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో మణుగూరు మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, కరకగూడెం, మణుగూరు,పినపాక మం డల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య, కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, సతీష్ రెడ్డి, కరకగూడెం మండలం సీనియర్ నాయకులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, రేగా సత్యనారాయణ, అక్కి నరసింహారావు, పోలిశెట్టి సత్తిబాబు, రేగా లక్ష్మణరావు, నరసన్న పాల్గొన్నారు.



## మెరిట్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపండి



అక్షరవిజేత,పాపన్నపేట

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అకౌంటెంట్, ఏఎన్ఎం ఉద్యోగాల నియామకం కొరకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు మెరిట్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వివరాలతో సరైన ధృపత్రాలతో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈనెల 12 సాయంత్రం ఐదు గంటల్లోగా దరఖాస్తులు సమర్పించాలని మెదక్ డిఈవో రాధాకిషన్ తెలిపారు. ఇటీవల మెదక్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీలు గల అకౌంటెంట్(3), ఏఎన్ఎం(4) ఉద్యోగాల భర్తీ కొరకై దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అభ్యర్థుల కోరిక మేరకు మరొకసారి మెరిట్ లిస్టు వివరాలను పొందుపరచామన్నారు. మెరిట్ లిస్ట్‌పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 12 లోగా దరఖాస్తులు సమర్పించాలని డిఈఓ కోరారు.

## శరవేగంగా గ్రామాల అభివృద్ధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 62 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..**



అక్షర విజేత పటాన్చెరువు

నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 41 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, 11 లక్షల రూపాయలతో పుట్టుగూడలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోని కాలనీలలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకొని..త్వరితగతిన ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, పంచాయతీరాజ్ డిఈ సురేష్, గ్రామ మాజీ సర్పంచ్ శివరాజ్, వడ్డే కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలంలో ఎల్లకొండ, మహతాఫ్ ఖాన్ గూడెం శివారులోని పులిలంక పరిసరాల్లో వెలసిన సాయి దాహం లోగల శిరిడి సాయిబాబాకు గురువారం గురు పౌర్ణమి పురస్కరించుకొని దూర ప్రాంతాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు ఉదయం తెల్లవారుజాము నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి దేవాలయానికి వచ్చిన వేలాది భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. వికారాబాద్, శంకర్ పల్లి, సంగారెడ్డి, మోమిన్ పేట, పరిగి వంటి దూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్తతో అన్నదాన కార్యక్రమాలు ,త్రాగునీటి వసతి, ఉచిత వైద్య శిబిరం వంటి సదుపాయాలు ఆలయ కమిటీ ధర్మకర్త రావు గారి వెంకట్ రెడ్డి ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల భజన మండలి భక్తులచే సామూహిక భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లకొండ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులను వెండి పథకాలతో సన్మానించిన పూర్వ విద్యార్థులు

అక్షరవిజేత, పాపన్నపేట




పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బంటు వర్ష (553), వడ్డేపల్లి నవ్యశ్రీ (546)లను 1982- 83 ఎస్ఎస్ సి బ్యాచ్ కు చెందిన మునిగాల రాజేంద్ర కుమార్, నాగం సత్యనారాయణ, వారి మిత్రబృందం వెండి పథకాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గురువు అంటే జ్ఞానాన్ని ప్రసాదించే గురువులు

**అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు. ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని, సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని పురస్కరించుకొని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మల్లారంలో ఉన్న శ్రీ లింగేశ్వర ఆశ్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమాధిపతి పూజ్యశ్రీ పిట్ల కృష్ణమహారాజ్ గురూజీని దర్శించుకొని వారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం దత్త గుడి, నిరుకొండ హనుమాన్, పలు దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే వ్యక్తిని గురువులుగా భావిస్తాం అన్నారు. ప్రతి వ్యక్తికి మొదటి గురువులు వారి తల్లి తండ్రులే అని అన్నారు. సనాతన హిందూ ధర్మంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః? గురుః సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అంటుగురువులను త్రిమూర్తులతో సమానంగా కొలవడం జరుగుతుందన్నారు. గురుపౌర్ణమి పర్వదినం గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు మాత్రమే కాకుండా, విజ్ఞానాన్ని, సంస్కారాన్ని ఆధ్యాత్మికతను విశ్వసించేవారి కోసం గొప్ప అనుభూతిని కలిగించే దినం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భాస్కర్ శివునూరు, శ్రీధర్, సతీష్, బాబీ సింగ్,నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీలో ఆరాధ్యుడు అశోక్

**కఠినమైన రుగ్మతలను నయం చేస్తూ... పేరు ప్రఖ్యాతలు గడిస్తూ..**

అక్షరవిజేత,పాపన్నపేట


నేటి తరుణంలో దేశం శాస్త్రీయంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా రకరకాల రోగాలు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. వీటికి తోడు నిత్యం ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ వందలాదిమంది శాశ్వతంగా వికలాంగులుగా మారుతున్నారు. ఇలాంటి తరుణంలో ఫిజియోథెరఫీ ఆవశ్యకత రోజు రోజుకు పెరిగిపోతుంది. ముఖ్యంగా మెదక్ పట్టణానికి చెందిన ఒక ఫిజియోథెరపిస్ట్ నిత్యం అభివృద్ధి చెందుతున్న వైద్య మార్గాలను అన్వేషిస్తూ, ఫిజియోథెరపీ ద్వారా రోగాలను నయం చేస్తూ మెదక్ పట్టణం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్నాడు. వివరాలలోకి వెళ్తే పాపన్నపేట మండల పరిధిలోని ఆర్కెల గిరిజన తాండకు చెందిన అశోక్ అనే ఫిజియోథెరపిస్ట్, థెరపీ పై ఉన్నత చదువులు చదివి, గత ఐదు సంవత్సరాల క్రితం మెదక్ పట్టణంలో ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభించారు. ప్రారంభించిందే తడువుగా, అత్యున్నతమైన చికిత్సలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. తన వద్దకు వచ్చే పేషంట్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ చికిత్స అందిస్తూ వ్యాధులను న్యాయం చేస్తున్నారు.

**జిబిఎస్ పై ప్రత్యేక దృష్టి**

ఇటీవల కాలంలో మనుషులను వేధిస్తున్న రోగాలలో జిబిఎస్ ఒక్కటి (గులియన్ బారే సింద్రోమ్). ఇది అరుదైన నరాల సంబంధిత రుగ్మత దీంతో చాలామంది కాళ్లు చేతులు నడుము పడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, అందులో బాలింతలలో ఎక్కువగా కనిపిస్తుంది, ఈ జి బి ఎస్ సోకి ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నారు. అలాంటి వారిని చాలెంజ్ గా తీసుకొని మరి నయం చేస్తున్నారు. ఫిజియోథెరపిస్ట్ అశోక్, ఇప్పటికే మంబోజి పల్లికి చెందిన భార్గవి, శమ్నాపూర్ కు చెందిన సుశీల , హవేలీ ఘనపూర్ కు చెందినస్వప్న, తో పాటు సుమారు 12 మంది ఈ వ్యాధి సోకిన వారిని నయం చేశారు. వారు యధావిధిగా తమ పనులు తాము చేసుకునే స్థితికి తీసుకురావడంతో ఫిజియోథెరపీ అశోక్ కి మంచి పేరు తెచ్చిపెట్టింది.

**సెలబ్రెల్ పాల్సీలిసి పీ**

చిన్నపిల్లలలో కనిపించే సెలబ్రెల్ ఫాల్సి కూడా చాలా ప్రమాదకరమైంది. ఇది పిండం అభివృద్ధి దశలో ప్రారంభమై మెదడుకు నష్టపరిచి చిన్నపిల్లల్లో వైకల్యం సృష్టిస్తుంది. దీంతో పిల్లలు కదలలేని పరిస్థితిలోకి వెళ్తుంటారు. ఇలాంటి వ్యాధిని నయం చేయడంలో సైతం తమ సత్తా చాటుతున్నారు. ఫిజియో తెరపిస్ట్ అశోక్ దీంతో అతడికి మెదక్ ప్రాంతంలో మంచి ఆదరణ లభిస్తుంది. ఫిజియోథెరపీ అశోక్ సేవలను పలువురు కొనియాడుతూ ప్రశంసించారు.



# త్వరలో పటాన్చెరు గోకుల్ నగర్ యాదవ సంఘం ఫంక్షన్ హాల్ ప్రారంభం



అక్షర విజేత పటాన్చెరువు

**నాలుగు కోట్ల రూపాయలతో..**
**ఆధునిక వసతులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ లో నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యాదవ సంఘం కళ్యాణ మండపం పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

గురువారం గోకుల్ నగర్ లో నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,. మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రెండు కోట్ల రూపాయలతో కళ్యాణమండపం పనులు ప్రారంభించామని.. తిరిగి జిహెచ్ఎంసి ద్వారా మరో రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఆధునిక వసతులతో మండపాని నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఫంక్షన్ హాళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో నియోజకవర్గం వ్యాప్తంగా కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు దేవయ్య యాదవ్, మేకల వెంకటేష్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, ప్రతినిధులు పాల్గొన్నారు.



# కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ పైన అవగాహన

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో కళాబృందాలచే తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ పైన పాట రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కళా బృందాల ద్వారా తడి చెత్త పొడి చెత్త హానికారమైన చెత్త గురించి మరియు ప్లాస్టిక్ గురించి అవగాహన చేయడం జరిగిందని. ప్రజలు ఇంటి నుంచి ఇచ్చే తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్తను వేరు వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందించాలి అని కోరినారు. రోడ్లమీద కానీ మురికి కాలువలో గాని ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసినచో దోమలు మరియు ఈగలువ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్య కి గురవుతారు కావున చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యరాదు పారేసిన తో జరిమానా విధించబడును మరియు ఇంటి చుట్టుపక్కల ఉన్న పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలి.అలాగే కోరుట్ల పట్టణంలో ఉన్న వాణిజ్య సంస్థలందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు లేనియెడల జరిమానా విధించడంతోపాటు షాప్ సీజ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్పి లు, మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో బుధవారం రాత్రి మద్యం అతిగా సేవించి రైల్వే న్యూసెన్స్ చేసి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా మగడము నగర్ కు చెందిన షేక్ ఫెరోజ్ అనే వ్యక్తిని పట్టుకుని కేసు నమోదు చేసి గురువారం స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరచగా ఏడు రోజుల జైలు శిక్ష విధించారని నిజామాబాద్ 1 టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. రఘుపతి తెలిపారు. బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ ప్రాంతంలో మద్యం మత్తులో న్యూసెన్సు చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నాడని షేక్ ఫెరోజ్ ను పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. ఎవరైనా మద్యం తాగి పబ్లిక్ ప్లేస్ లో న్యూసెన్స్ చేస్తూ శాంతి భద్రతల ఆటంకం కలిగించిన వారిపైన తగిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని 1 టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ పేర్కొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న అనంతగిరి పద్మనాభ స్వామి దేవాలయం వద్ద జరుగుతున్న చిన్న జాతర (పెరుగు బసంతం) లో వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఎన్ పద్మనాభం, ఈవో టి నరేందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుల్లపల్లి రమేష్ కుమార్, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండపోచమ్మ దేవాలయం కమిటీ డైరెక్టర్ గా మంగి కిషన్ ప్రమాణస్వీకారం

**శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మంగి కిషన్ కొండపోచమ్మ దేవాలయం నూతన కమిటీ డైరెక్టర్ గా గురువారం రోజు ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంగి కిషన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కొండ పోచమ్మ డైరెక్టర్ గా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే,సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూం కుంట నర్సారెడ్డికి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డికి, పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.అమ్మవారి సేవలో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్, లక్ష్మణ్,స్వామి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి ఆలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ లో శ్రీ షిరిడి సాయి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకొని బాబా విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణభిషేకం, విశేషపంచామృత అభిషేకము, కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ బాబా ఉత్సవ విగ్రహంతో పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నందగిరి దయానంద్, పోలేపల్లి లచ్చయ్య, బద్దం గంగారెడ్డి, యెనుగందుల శశిధర్, పసుపుల రాజేందర్, పోతు మురళి, పోతు గణేష్, పెంబర్తి నరేష్ కుమార్, సాయి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్, ఫార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ ఏరియర్స్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ జల్లులు క్లైమ్ చేసుకుని ఉన్నారు. గత రెండు సంవత్సరాలు గడుస్తున్న కానీ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను కూడా ప్రభుత్వం విడుదల చేయాలనీ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించడం ద్వారా ప్రైవేటు పాఠశాలలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా చేర్పించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య పెంచడం అభినందనీయమన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని ఒక ప్రధానోపాధ్యాయున్ని నియమించాలన్నారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రెంటాల రమణారెడ్డి, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పచ్చిమట్ల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెల్ది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఐటీఐ రంగంలో ఉన్నత స్థాయిలో రాణించాలి

**ప్రైవేటుకు దిట్టంగా ఐటిఐ కాలేజీ తీర్చిదిద్దాలి.**
**ఐ టి ఐ కళాశాల నీ సందర్శించిన జిల్లా నాయకులు.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వెంకటస్వామి పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రం లో గల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ను వనపర్తి జిల్లా నాయకులు సందర్శించారు ఈ సందర్భంగాఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి చొరవతో ఐటీఐ రంగంలో ఉన్నత స్థాయిలో రాణించే విధంగా విద్యార్థులకు ప్రభుత్వ ఐటీఐ కళాశాల లలో ల్యాబ్ కి సంబంధించిన పరికరాలు,ఆడుకోవడానికి క్రీడా మైదానం, మరుగుదొడ్లు వంటి అంశాల పై ప్రిన్సిపాల్ కి దృష్టి కి తీసుకొని వెళ్లి వారితో ఐటిఐ అన్ని సమస్యలపై చర్చించారు ప్రైవేట్, కార్పొరేట్ వారికి దీటుగా అన్ని విధాలుగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాణించాలని ప్రతి ఒక్క కోర్స్ యొక్క ప్రాముఖ్యత ను వివరించి దాని వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని ప్రిన్సిపాల్ రమేష్ బాబుని కోరారు

ఎన్ ఎస్ యు ఐ యొక్క అంశాలను పరిగణనలోకి తీసుకొని సానుకూలంగా స్పందించి ప్రిన్సిపాల్ గారు అన్ని విధాలుగా విద్యార్థులకు సహాయ సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి .శ్రీకాంత్ ,గంధం కుమార సంగక్కర,అనిల్ , ఎంజీ నబీల్ ,శివ పాల్గొన్నారుబి

## ఇబ్రహీంపట్నం ఎంఈఓ కార్యాలయంకు తాళం

**మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు**
**ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్.**
**మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నంలో మధ్యాహ్న భోజన కార్మికుల 9, 10 తరగతుల గుడ్ల పెండింగ్ బిల్లులు 10 నెలల నుండి ఇవ్వని ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయంకు తాళం వేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మధ్యాహ్న భోజనం కార్మికులకు 9, 10 క్లాస్ ల గుడ్ల బిల్లులు 10 నెలల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు ఇవ్వాలని సంవత్సరం నుండి కార్మికులు ఎంఈఓ ఆఫీసు, ఎస్ టి ఓ ఆఫీస్, కలెక్టర్ ఆఫీసు, తిరిగి తిరిగి అలిసిపోయి నేడు ఇబ్రహీంపట్నం ఎంఈఓ ఆఫీసుకు తాళం వేయడం జరిగింది, 10 స్కూల్ లో మధ్యన భోజన కార్మికులు మా బిల్లులు వచ్చేంతవరకు మేము తాళం తీయమని తాళం వేసి మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ సిహెచ్.ఎల్లేశ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు తరంగ్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగ అధ్యక్షులు అధ్యక్షులు నిట్టు జగదీష్, మధ్యాహ్న భోజన కార్మికులు, భీమమ్మ, మంజుల, కల్పన, మార్తా జయమ్మ, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ రామును సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడ్ మండలంలోని ఓడియాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం మోర్తాడ్ ఎస్సై రామును శాలువులతో సన్మానించారు. గ్రామానికి చెందిన విషయాలను ఎస్సై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పెండెం శ్రీనివాస్ పడాల సదానంద గౌడ్ డాక్టర్ లింబాద్రి ముత్యాల శ్రీనివాస్ వెంకటేష్ బత్తిరి రాజేశ్వర్, కేటి నారాయణ గౌడ్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞ హెూమాలతో మనశ్శాంతి లభిస్తుంది



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

హిందూ బంధువులు అందరూ యజ్ఞ హెూమాలను నిర్వహించాలని స్వామీజీ కృష్ణానంద స్వామి అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం మాదారం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో బసిరెడ్డి పల్లి కృష్ణానంద స్వామి యజ్ఞ హెూమాలు నిర్వహించి, భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ లు నర్సింలు, రాములు, బోయిని కృష్ణ, వడ్ల పాండురంగ చారి, వడ్ల లక్ష్మాచారి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తౌరియనక్, చిన్న నరసింహులు, దోమ ఈశ్వర, భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 108 లీటర్ల అవు పాలతో అభిషేకం, కుటుంబ సమేతంగా మల్లారెడ్డి పూజలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

గురు పౌర్ణమి సందర్భంగా జయ నగర్ లో ఉన్న సాయిబాబా దేవాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్పల్లి జయ నగర్ కాలనీలోని శ్రీ శివ సాయి రామ్ దేవస్థానం 20 వార్షికోత్సవం సందర్భంగా గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా 108 లీటర్ల అవు పాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం దేవాలయంలో ఉన్న గణపతి సీతారామచంద్రమూర్తి లలితా పరమేశ్వరి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మరోవైపు దేవాలయంకు అవసరమైన లిఫ్ట్ ఏర్పాటుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఆ లిఫ్ట్ ను ప్రారంభించి,భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక పూజలు ప్రారంభించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయంలో పండితులు చేత సహస్ర నామాలతో పుష్పార్చన మధ్యన హారతి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటల నుండి ప్రత్యేక భజన కార్యక్రమం చేపట్టి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వహణ కమిటీ, మల్లారెడ్డి, ఆయన సతీమణి కల్పన రెడ్డి, కొడుకు భద్రారెడ్డి, కోడలు ప్రీతి రెడ్డి, టింకు గౌడ్ స్థానిక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

- చేపల పెంపకంలో మత్స్యకారులు
- అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...







**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా చంద్రంపేటలోని రైతు వేదికలో నేషనల్ అగ్రో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మత్స్య రైతుల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన సొసైటీ సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. అనంతరం చేపల స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మత్స్య సంపద పెంపొందించడానికి తన వంతు ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మొన్నటి రోజూ మంత్రీ శ్రీహరి కరీంనగర్ వచిన్నపడు వారితో చేపల పెంపకం, మత్స్యకారుల గురించి మాట్లాడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని చెరువుల్లోకి సకాలంలో చేప పిల్లలు పంపిణీ చేస్తుందనీ తెలిపారు. బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తుందని అన్నారు. గతంలో మిడ్ మానేరులో చేపలను వదలడం జరిగిందని, మన ప్రాంతంలో మల్కపేట్ రిజర్వాయర్ కుడా అందుబాటులోకి వచ్చిందని వాటిలో కూడ చేపల పెంపకం ఏర్పాట్ల విధానం పరిశీలించాలన్నారు. గతంలో తెగిపోయిన చెరువులు మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు. ఇంకా ఎక్కడైన చెరువులు మరమ్మత్తులు ఉంటే చేపడతానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన 3 నెలల్లోనే కథాలపూర్ మండలంలోని తెగిపోయిన చెరువులను మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు. మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చెసి ఎల్లారెడ్డిపేట వరకు రైతులకు సాగు నీరు అందించామని తెలిపారు. గతంలో మిడ్ మానేరు డ్యాంలో కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకం కోసం ముంపు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించామని కేజీ కల్చర్ చేపల పెంపకం చేపట్టడం కోసం ముందుకు రావాలన్నారు. చేపల పెంపకంలో అధునాతన సాంకేతిను అందిపుచ్చు కోవాలన్నారు. కేజీ కల్చర్ విధానంలో చేపల పెంపకానికి ముందుకు వస్తె రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందజేస్తామని తెలిపారు. దేశంలో మత్స్య సంపద పెరగాలని చేపలు ఆరోగ్యానికి మంచిదనీ, ప్రభుత్వం మత్స్యకారులకు అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల అరోగ్య శ్రీ, పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్రం, డిఏఓ అఫ్జల్ బేగం, మల్లికార్జున్, పి కిషోర్, నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ సునీల్ కుమార్, అడ్వైజర్ విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో పిచ్చికుక్క సైరవిహారం..

**దాదాపు 20 మందికిపైగా గాయాలు...**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలో పిచ్చికుక్క స్వైర విహారం కలకలం రేపింది. దాదాపు 20 మందికి పైగా గాయపరచగా వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చందుర్తి మండల కేంద్రంలో ఓ వీధి కుక్క గురువారం వీరంగం సృష్టించింది. మనిషి కనబడితే చాలు పిక్కలు పట్టేసింది. దాదాపు 20 మందిని కరిచిన ఘటన చందుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో దారిన పోతున్న వారిపై పడి విచక్షణ రహితంగా కరుస్తూ పోయింది. కుక్క కాటుకు బలియైన వారంతా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వ్యాక్సిన్ వేసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రంలో కూడా కుక్కలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.

**చర్మ వ్యాధులతో వికారంగా తయారైన వీధి కుక్కలు..**

కుక్కలు చర్మ వ్యాధులతో వికారంగా తయారై మండల కేంద్రంలో సంచరిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలోనూ మండల కేంద్రంలో అనేక మందిపై పిచ్చికుక్కలు దాడి చేశాయని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇలాంటి ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. అయినా మండల అధికారులు పట్టించుకోవడం లేదు. వీధి కుక్కల బారిన పడకుండా ఉండడానికి అవగాహన కల్పించడంలో మండల అధికారులు పూర్తిగా విఫలమైనట్లు తెలుస్తుంది. మండల అధికారుల పర్యవేక్షణ లోపంతోనే వీధి కుక్కలు మండలంలో వీరంగం సృష్టిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**చర్యలు శూన్యం..**

కుక్కల బారిన పడకుండా ఉండడానికి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ప్రజలకు, చిన్న పిల్లలకు అవగాహన కల్పించడం లేదని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోగాల బారిన పడిన పిచ్చి కుక్కలను గ్రామాల్లో నుండి తొలగించి జనాలకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు..

**సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపిన చల్మెడ...**



**అక్షర విజేత, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**



వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుకలు సాయిబాబా ఆలయంలో ఘనంగా జరుగుతాయని భక్తులందరూ సాయినాధున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారని అన్నారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ నిర్వాహకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమిపర్వదిన సందర్భంగా బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు.!

**భక్తులకు అన్నదానం నిర్వహించిన మొగుడంపల్లి ఉమారాణి భాస్కర్ పుణ్య దంపతులు!!**



**అక్షర విజేత ,శివంపేట.**

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో బగలాముఖి శక్తిపీఠం స్థలదాత పబ్బ రమేష్ గుప్తా, స్థానిక మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్, కొడకంచి రవి గౌడ్, రమేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**
**మంచాల మండలంలో 108.50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**
**రాయపోల్ లో నూతన గోదాం ప్రారంభోత్సవం**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

గ్రామ స్వరాజ్యం స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం

ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో రైతుల గోదాము ప్రారంభోత్సవం చేశారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, చిత్తాపూర్, రంగాపూర్, చీదేడు గ్రామాల్లో పర్యటించినఆయన రూ.108.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో మంచాల మండలంను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి జరుగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచి గ్రామ స్వరాజ్యం స్థాపించడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, పాండురంగారెడ్డి గుండమోని జయమ్మ, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గోరె వీరేష్ గౌడ్, పెర్క మూర్తి జిలమోని సత్తయ్య, నూతనగంటి సధానందం, జెనిగ వెంకటేష్, అనంగల్ల యాదయ్య, సుంకరి పాండరీనాథ్, ఎర్పుల యాదయ్య, కిషన్ నాయక్, కారింగు జంగయ్య గౌడ్, ముచ్చర్ల వెంకటేష్, గుడిమల్ల చంద్రయ్య, మాసయ్య గౌడ్, మార సురేష్, బూరుగు ఐలేష్ యాదవ్, అశ్వల బాలరాజు, తిరుమలేష్, కోటి నాయక్, జిలమోని పాండు బాల్ రెడ్డి, మాధవరెడ్డి, మంకాల కర్ణాకర్, మాజీ సర్పంచ్ సదానందం, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, రామకృష్ణ, యశమోని శేఖర్, కందకట్ల జైపాల్ రెడ్డి, గణేష్ యాదవ్, కొమురయ్య, చంద్రయ్య, అనిరెడ్డి జంగారెడ్డి, భరత్ రెడ్డి, పాలకూర శేఖర్, కాట్రోత్ రాజు, చేతాళ్ళ సతీష్, మంకాల దాసు, గాలయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ, ఎంఆర్ఆర్ యువసేన, మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్, కసరమోని రాజేష్ యాదవ్, అనిల్ రాజు ఎన్నిదుల సురేష్, ఎర్పుల రాజు, ఎంపీడీఓ బాలశంకర్, ఎమ్మార్వో ప్రసాదరావు, పంచాయతీ రాజ్ డీఈ ఇంద్రసేనారెడ్డి, ఏఈ మల్లారెడ్డి తదితర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అక్షరవిజేత, ఏర్గట్ల :**

గురు పౌర్ణమి వేడుకలను సంప్రదాయం ప్రకారం ఏర్గట్ల గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని ప్రతి ఏడాది గురుపౌర్ణమి సందర్భంగా పండుగ చేయడం పెద్ద మనుషులకు అనాదిగా వస్తున్న ఆచారం గ్రామ అభివృద్ధి కమిటీ పెద్ద మనుషులందరూ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు మొక్కుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామఅభివృద్ధి కమిటీ అధ్యక్షులు గడ్డంశ్రీనివాస్ రెడ్డి,క్యాషియర్ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు అరుణ్, అన్ని సంఘాల కుల పెద్ద మనుషులు పాల్గొన్నారు.

# ఫార్మాసిటీ రైతుల ప్లాట్ల డిస్ట్రిబ్యూషన్ భద్రతను పరిశీలించిన రాచకొండ సి.పి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

రాచకొండ సి పి జి.సుధీర్ బాబు ఐపీఎస్ బెగరికంచ గ్రామంలోని ఏటీసీ ని సందర్శించారు. అక్కడ ఫార్మా సిటి రైతులకు డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ప్లాట్లను దానికి ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించి, హెల్ప్ డెస్క్ లను, గ్రీవిఎన్స్ కౌంటర్లను సిపి స్వయంగా పరిశీలించడమైనది. ఈ సంధర్భముగా సిపి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాట్లు డిస్ట్రిబ్యూషన్ పరదర్శకముగా ఉండాలని, దళారులతో మోసపోవద్దు అని రైతులకు సూచించారు. ఎటువంటి గ్రీవెన్స్ వచ్చాయో కూడా రిజిస్టర్ ను చెక్ చేసి ఏదైనా సమస్య వస్తే అధికారుల దృష్టికి తీసుకరవలని, దళారుల చేతిలో మోసపోకూడని రైతులకు సూచనలు చేశారు. శాంతి బద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేశాం అని తెలిపారు. అనంతరం కొంతమంది రైతులతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపి తోపాటు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు, హైద్రాబాద్ గ్రీన్ ఫార్మసిటీ ఇన్స్పెక్టర్ లిక్కి కృష్ణం రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు ,పిఆర్సి వెంటనే ప్రకటించాలి: తపస్



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్:**

ఊట్కూర్ మండలంలోని పగిడిమర్రి అమీన్పూర్, ఓబులాపూర్, తిప్రాస్ పల్లి , కొల్లూరు, సమిస్తాపూర్, పెదపొర్ల, చిన్నపొర్ల, ఎడవెల్లి గ్రామాలలో తపస్ మెంబర్షిప్ అభియాన్ లో భాగంగా ఘనంగా మెంబర్షిప్ చేయించడం జరిగింది . ఈ సందర్భంగా తపస్ జిల్లా కార్యదర్శి శేషప్ప మండల సమన్వయకర్త రవీందర్ నాయక్ మండల అధ్యక్షులు కృష్ణ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తపస్ నిరంతరం పోరాటం చేస్తుందని దాంట్లో బాగంగానే పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఎలు మరియు పిఆర్సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందని అలాగే ప్రస్తుతం ప్రమోషన్లు అందరికీ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా సమన్వయ కర్త నర్సింగప్ప, మాణిక్ ప్రభు,మీడియా ఇన్చార్జ్ కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ , మండల మహిళా కార్యదర్శి అనిత ,మండల నాయకులు వెంకట్ రెడ్డి, తిరుపతి నాయక్ ,శ్రీనివాస్,రామేశ్వర్ రెడ్డి, కృష్ణ,కల్పన, కావ్య,ప్రవీణ్, భార్గవి ,గీత ,స్వరూప్ రాజ్ ,గీతాబాయి,రజిత, రవలిక,సోహైల్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసం జాతీయ రక్షణ నిధికి మరోసారి రెండు లక్షల స్వచ్ఛంధ విరాళం

**రాడికల్ బయో ఆర్గనిక్స్ లిమిటెడ్.**
**ఆర్బీఓఎల్ నుంచి రూ. 2లక్షల డిపాజిట్**
**సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**




**అక్షర విజేత, తాండూరు**

భారతదేశ రక్షణ కోసం వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ యాలాల మండలం జక్కెపల్లి పరిధిలోని రాడికల్ బయో ఆర్గానిక్స్ లిమిటెడ్(ఆర్బీఓల్) మరోసారి విరాళం అందించింది. పెహెల్గాం ఉగ్రదాడి తరువాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తి మేరకు ఆర్బీఎల్ సంస్థ తరుపున జాతీయ రక్షణ నిధికి విరాళం అందిస్తున్నారు.ఇప్పటికే రెండు సార్లు సాయం అందించిన ఆర్బీఓఎల్ తాజాగా గురువారం మరోసారి విరాళం డిపాజిట్ చేసింది. ఈ విషయాన్ని ఆర్బీఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత మే నెలలో రూ.2లక్షల విరాళం అందజేయగా%ౌ% పోయిన నెల జూన్ లో రూ. 3లక్షలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. తాజాగా ఆర్బీఓఎల్ సంస్థ తరుపున జాతీయ రక్షణ నిధికి రూ. 2లక్షల విరాళం డిపాజిట్ చేసినట్లు వెల్లడించారు.ఆర్బీఓఎల్ కర్మాగారం ఆధాయంలో ప్రతి నెల రూ.2లక్షలు అందిస్తామని సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదివరకు రూ.2లక్షలు ఒకసారి, రూ. 3లక్షలు ఒకసారి, తాజాగా రూ. 2లక్షలతో మొత్తం రూ. 7లక్షల విరాళం అందించారు. ఇచ్చిన హామి మేరకు తమ కర్తవ్యాన్ని నిర్వహించడం పట్ల శ్రీనిఎస్ రెడ్డి గొప్ప ఉదారతను అందరు అభినందిస్తున్నారు.

# ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల : ప్రభుత్వ ఆదాయానికి నష్టపరిచే విధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ హెచ్చరించారు. మున్సిపాలిటీ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఇళ్లలో వ్యాపారాలు చేసుకుంటున్న సంస్థలను గుర్తించి వారికి నోటీసులను జారీ చేశారు మరియు రెన్యువల్ చేసుకునే వారు కూడా తొందరగా చేసుకోవాలని నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అనుమతి తీసుకోకుండా ఇళ్లలోనే వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలాంటి సంస్థలను గుర్తించడం జరిగిందని, వారి ఇళ్లను కమర్షియల్ మార్చడం జరుగుతుందన్నారు. పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించి పట్టణాన్ని పర్యావరణ సంరక్షణగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, పర్యవేక్షణ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం



**అక్షర విజేత,చొప్పదండి**

చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త, పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మదేలయ్య స్వామి గుడి వద్ద నూతన%శీ%గా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి, బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి వేడుకలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**అక్షర విజేత, చొప్పదండి**

చొప్పదండి పట్టణ సాయిబాబాఆలయ కమిటి ఆహ్వాన మేరకు పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం పల్లకీసేవా, అన్నప్రసాదం లో పాల్గొన్నారు. భక్తులు సాయి దర్శనమునకు భారిగా పోటేత్తారు. ఆలయ కమిటి చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అద్యక్షతన ఎమ్మెల్యే సత్యం ను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటి తరుపున సాయి చిత్రపట మేమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో దండె లింగన్న, దూస రాము కటకం మల్లికార్జున్, కొల్లూరి ఆనందం, తాటిపెల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, గుర్రం చెంద్రారెడ్డి, మంచికట్ల మల్లేశం, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్టు సభ్యులు నలుమాచు రామక్రిష్ణ, మంద అంజయ్య, దండె క్రిష్ణ, మాదూరి శ్రీనివాస్, పెరుమండ్ల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ పృధ్వి కుమార్

**అక్షర విజేత:రఘునాథపల్లి:**



మండల కేంద్రంలోని చెందిన కడారి నరేష్ ప్రమాదవశాత్తు గతవారం యాక్సిడెంట్లో మరణించగా వారి కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి రెండవ తనయుడు కొయ్యడ పృధ్వి కుమార్ (ఎల్ ఎల్ బి)గురువారం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిరు ప్రవీణ్,కడారి నాగేష్,కడారి వెంకటయ్య కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్విచేడ్ గని ప్రభుత్వ పాఠశాలలో గురు పౌర్ణమి వేడుకలు



అక్షర విజేత, తాండూరు

తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం ఎంపీపీ ఎస్ కోర్విచేడ్ గాని ప్రభుత్వ పాఠశాలలో గురు పౌర్ణమి వేడుకలు హెచ్ఎం,నాగరాజు ఆధ్వర్యంలో వేదవాస మహర్షి జన్మదినత్వాన్ని పురస్కరించుకొని తన శిష్యుడైన దత్తాత్రేయకు హిత బోధనచేయడం ఎలానో ఈ గురు పూజ చేయడం వలన ఉత్తమ భావాలు కలిగి సరైన మార్గంలో నడవడానికి పునాది వంటిదని మనకు చదువు నేర్పించే గురువులు, మంచి మార్గాన్ని చూపించే పెద్దలు, మన తల్లిదండ్రులు వీరంతా మనకు జీవితం పట్ల జ్ఞానం ఇచ్చే గురువులే.ఈ రోజు మనం మన గురువులకు కృతజ్ఞతలు చెప్పే రోజు. వారు ఉన్నతమైన విలువలు నేర్పిస్తారు. మన లక్ష్యాలను చేరుకునే మార్గం చూపుతారు.

**మన విజయం వెనక ఉన్న మ సైలెంట్ హీరో గురువు.**

ఆయన లేకపోతే విద్యా వెలుగు రాదు.అందుకే మనం ప్రతి గురువుని గౌరవించాలి, వారి మాటలు మనసుపెట్టి వినాలి, జీవితాంతం గుర్తు పెట్టుకోవాలి. వివరించారు. అదేవిధంగా ఉపాధ్యాయినులు జయశ్రీ టీచర్, మౌనిక టీచర్ నాజియా టీచర్ లు పాల్గొని విద్యార్థులకు గురువు , తల్లిదండ్రులు ఆయన లేకపోతే విద్యా వెలుగు రాదు.

అందుకే మనం ప్రతి గురువుని గౌరవించాలి, వారి మాటలు మనసుపెట్టి వినాలి, జీవితాంతం గుర్తు పెట్టుకోవాలి. విద్యార్థులకు తెలిపారు.

## కోరుట్ల లో సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు



అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి

కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయినాథుని దేవాలయంలో గురు (వ్యాస) పౌర్ణమి సందర్భంగా సాయినాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈసందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.కాంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆలయ ధర్మకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు



## గీర్వాణి విద్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

అక్షర విజేత,చొప్పదండి

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు యోగా చార్యులైన ఆచార్య ప్రేమ్ సహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు పౌర్ణమి వేడుకను వేదవ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరుపుకుంటామని,తన శిష్యుడైన దత్తాత్రేయకు హితభోధనచేయడం ఎలానో,ఈ గురుపూజ చేయడం వలన ఉత్తమ భావాలు కలిగి, సరైన మార్గంలో నడవడానికి పునాది వంటిదని, మునుముందు ఉపయోగకరమని, విద్యార్థులందరికీ హిత బోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య , పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ , పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు



# ఇదే రోజు భయం గుప్పెట్లో ప్రజలు

- స్కైలాబ్ ఉపగ్రహానికి నేటికీ 46 ఏళ్ళు
- చనిపోతామని భయం
- రేడియో వార్తలు విని భయం
- స్కైలాబ్ బంగాళాఖాతంలో పడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రజలు
- ఆరోజు పుట్టిన వాళ్లకి స్కైలాబ్ నామకరణం

అక్షర విజేత,చొప్పదండి

సరిగ్గా 46 సంవత్సరాల కిందట ఇదే రోజు ప్రజలంతా భయభ్రాంతులకు గురైనారు వార్తలు విని ఆనాడు ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురై ఇక అందరూ చనిపోతారని వార్తలు వెలువడినాయి ఆనాడు శాస్త్రజ్ఞులు కనిపెట్టిన స్కైలాబ్ ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రజ్ఞులు విశ్వ ప్రయత్నాలు చేశారు కానీ ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టడంతో ఆనాడు రేడియో వార్తలు విని స్కైలాబ్ నివాసాల మీద పడబోతుందనే వార్తలు రావడంతో అందరూ తీవ్ర భయానికి గురయ్యారు. చాలామంది వారికి ఉన్న విలువైన వస్తువులను బావులలో గోతులలో గోడలలో పదులపరుచుకున్నారు ఎలాగూ స్కైలాబ్ మనపైననే పడుతుందని భావనతో వారి వద్ద ఉన్న మేకలు కోళ్లు ఇతర ఇతర జంతువులను కోసుకొని విందులు చేసుకున్నారు ఏ నోట విన్న ఇక కొద్దిసేపట్లో చనిపోతామని మానసిక ఆందోళన ప్రతి ఒక్కరిలో ఉండేది చిన్న పెద్ద అందరూ భయం గుప్పెట్లో బతికారు నిమిషం నిమిషం ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితులలో వారి ప్రాణాలను



అరచేతులు పెట్టుకొని కొట్టుమిట్టాడారు ఆనాటి భారత దేశ ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక చొరవతో శాస్త్రజ్ఞులు దీనిని జనవాసాల మీద పడకుండా చేయాలనే ప్రయత్నాలను ముమ్మరం చేశారు ఈ నేపథ్యంలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడడంతో పెను ప్రమాదం తప్పింది మళ్లీ రేడియో ప్రసారాలలో స్కైలాబ్ ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిందని వార్తలు వెలువడటంతో మనందరం బతికి బయటపడ్డామని ఆనందాలతో మళ్ళీ హిందూ వినోదాలతో ప్రజలంతా మునిగారు ఈ సంఘటన జరిగి సరిగ్గా నేటికీ 46 సంవత్సరాలు అవుతుంది ఈరోజున పుట్టిన కొందరికి స్కైలాబ్ అనే పేరునే నామకరణం చేశారు ఇప్పటికి వారిని పిలుస్తున్నారు ఈ నేపథ్యంలో చొప్పదండి మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందుల మల్లయ్య చంద్రమ్మ దంపతులకు అదేరోజు కుమారుడు జన్మించారు అప్పటిదాకా చనిపోతామని భయంతో ఉన్న ఆ కుటుంబం ఉపగ్రహం బంగాళాఖాతంలో పడిపోవడంతో ఇక బతుకుతామని ఆశను పెంచుకున్నారు ఇదే సమయంలో వారికి కుమారుడు జన్మించడంతో అతనికి స్కైలాబ్ గౌడ్ అని పేరును నామకరణం చేశారు.

## గూడూరు గురు పీఠంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు!

**ముఖ్య అతిథులుగాఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి!!**

**భక్తులకు అన్నదానం నిర్వహించిన రమణ గౌడ్ దంపతులు.!!!**



అక్షర విజేత ,శివంపేట.

గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని గూడూరు గురు పీఠంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి, సాయిబాబా ఆలయాల్లో ప్రముఖ్య వేద పండితులు వామన్ శర్మ సమక్షంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రత్యేక పూజలు, హెూమం, సాయిబాబా కీర్తనలతో పాటు మధ్యాహ్న హారతి లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, నాయకులు పబ్బ రమేష్ గుప్తా, మాజీ మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ , గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ రాజ్యం బిక్షపతి , కొడకంచి శ్రీనివాస్ గౌడ్ , జిన్నారం శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి యాదవ్, శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రాజశేఖర్ గౌడ్, నాగేశ్వర్ రావు, , కొత్తపేట యాద గౌడ్, లక్ష్మీ నరసయ్య, భాస్కర్ , పైనం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి మెగా ఆయిల్ ఫాం ప్లాంటేషన్ డ్రైవ్



అక్షరవిజేత, దేవరకొండ

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆయిల్ ఫామ్ మొక్కలను అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి నాటిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సాహిస్తుందని, రైతులకు తక్కువ పెట్టబడితో అధిక లాభాలు పొందవచ్చని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు మారుతున్న పరిస్థితులకనుగుణంగా రైతులు వాణిజ్య పంటలను సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు దేవరకొండ ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందిస్తా అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## దళితులపై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం..

**కుల దురంకారం పై ఉద్యమిద్దాం.**

**చలో పాలమూరు కరపత్రాలు విడుదల.**

**వీర పాగు గోవింద్ కుల నిర్మూలన పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ( కె ఏ ఎన్ టి ఎస్ ) ఆధ్వర్యంలో జూలై 13న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వనపర్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సామాజిక అసమానతలు రద్దుకై ఉద్యమించింది కులదూరంకారముతో దళితులపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా ఉద్యమించింది. భద్రాద్రి గూడెం జిల్లా అశ్వరావుపేట దళిత ఎస్సై ఆత్మహత్యకు ప్రేరేపించిన సీఐ కందిక జితేందర్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించింది. కులగణన లో బీసీ కుల గణన ను లెక్కించి ఎవరికి ఎంత వాటనో వారికి అంత వాట దక్కాలని ఉద్యమించింది రాజ్యాంగ వ్యతిరేకమైన ఈడబ్ల్యూఈ రిజర్వేషన్లు రద్దు చేయాలని పోరాటం చేసింది.రైతులు రైతు కూలీలు వ్యవసాయంపై విధ్వంసం చేస్తున్న కాలుష్య ని వెదజల్లే ఇథనాలు కంపెనీలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి ముందుండి నాయకత్వం వహించింది. జులై 13న మహబూబ్నగర్ రెడ్ క్రాస్ సొసైటీ హాల్ లో జరుగు మహాసభలో వైరుధ్య జీవన విధానం నయా ఉదార వాదం భారతదేశంలో ప్రజల ప్రజాస్వామ్యం సామాజిక అభివృద్ధి న్యాయం అంశంపై ప్రొఫెసర్ కే శ్రీనివాస రిటైర్డ్ ఉస్మానియా యూనివర్సిటీ కుల నిర్మూలన భారత రాజ్యాంగం అనే అంశంపై ప్రొఫెసర్ కే వై రత్నం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హాజరవుతారని ఈ కార్యక్రమానికి దళిత ప్రజలు బుద్ధి జీవులు మహిళలు మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభలను విజయవంతం చేయవలసిందిగా కోరారు ఈరపాగ సైదమ్మ సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కవి రచయిత ఘనజ్వాల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మాజీ సభ్యులు గంధం నాగరాజన్న ఎం ఆర్ పి ఎస్ వనపర్తి అధ్యక్షులు కొమ్ముచెన్నకేశవులుఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరశురాములు , రవి వర్మ జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇలా సాగరపు విశ్వనాథం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్

అక్షర విజేత ఖమ్మం:-

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఇలాసాగరపు విశ్వనాథం కుటుంబాన్ని పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీసభ్యులు.కొణిజర్ల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇలాసాగరపు విశ్వనాథం గారు అనారోగ్యం చేత ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు వారి ఇంటికి వెళ్లి విశ్వనాథ సతీమణిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్ కోశాధికారి కొలిచలం చిరంజీవి గౌరవ సలహాదారు డేర్ విద్యా సంస్థల చైర్మన్ కిరణ్ గౌరవ సలహాదారు కోళ్లురి పరుశురాములు సయుక్త కార్యదర్శి గుమ్మడెల్లి సైదారవు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కొణిజర్ల మండల ఇంచార్జ ఇలాసాగరపు ప్రసాద్ జిల్లా యువత అధ్యక్షులు రాచర్ల రాజు యూత్ సభ్యులు పోరళ్ల కృష్ణ స్థానిక కుల బ%శీ%దువులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థి జూనియర్ కళాశాలలో చేర్పించాలి

## ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి ఒడ్డెన్న





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పదవ తరగతి పాసై ఏ జూనియర్ కళాశాలలో చేరని విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో పాటు అధ్యాపకులందరూ ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు నుండి వచ్చిన జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డెన్న మాట్లాడారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాస్ అయిన ప్రతి విద్యార్థిని, విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుండి పర్యటిస్తున్నారు. ప్రిన్సిపాల్ లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిటిని సందర్శించి వివరాలను సేకరించాలని అన్నారు. ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇంకా ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారు చేసుకుని వారందరినీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను పొందించుకొని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందని అన్నారు. అడ్మిషన్ ల డేటా మొత్తం ఆన్లైన్ లో ఎప్పటికపుడు నిక్షిప్తం చేయడం తో పాటు, అడ్మిషన్ ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఒడ్డెన్న ప్రిన్సిపాల్లను ఆదేశించారు. అడ్మిషన్ ల సంఖ్య పెంచడంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కాని విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాలని ఒడ్డెన్నఆదేశించారు. అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి యుడైస్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో త్వరలో ప్రిన్సిపల్ లు నిర్వహించబోయే పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రీ ఒడ్డెన్న ఆదేశించారు. కళాశాలలో ఫర్నిచర్ ఇతర మరమ్మతులు నిమిత్తం ఇంటర్ బోర్డు మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాల్ లు తమ కళాశాలలో సమస్యలను జిల్లా ఇంటర్ విద్య ప్రత్యేక అధికారికి తెలియజేశారు. సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు పాల్గొన్నారు. అంతకుముందు ఇంటర్ విద్య బోర్డు ప్రత్యేక అధికారి శ్రీ ఒడ్డెన్న నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల, వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నిజామాబాద్ బాలుర ఖిల్లా జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.

# అఖిల గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో నారీ శక్తి సంబరాలు



**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ ఆవరణలో అఖిల గ్రామైక్య సంఘం సభ్యులతో సిసి బీముడు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కొత్తగా ప్రత్యేక బాలికల సంఘాలు, ఇంకా డ్వాక్రా గ్రూపులలో చేరనటువంటి మహిళలతో కొత్త సంఘాల ఏర్పాటు, వికలాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాల ఏర్పాటు, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం మహిళల కొరకు ప్రవేశపెడుతున్న కొత్త పథకాలైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఆర్టీసీ బస్సుల కొనుగోలు, పెట్రోల్ పంపుల నిర్వహణ మహిళా శక్తి క్యాంటీన్లు తదితర అంశాలపై చర్చించి సంబరాలు చేసుకోవడం జరిగినది, ఈ కార్యక్రమంలో పాలకవర్గ వి.వో. ఎ, వివిధ మహిళా పొదుపు సంఘాల, అధ్యక్ష కార్యదర్శులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థి జీవితాన్ని వెలుగుల బాటలో నడిపించే శక్తి ఉపాధ్యాయునిలోనే ఉంది.

**డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో గురుపౌర్ణిమను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులకు ఘనసన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరై ఉపాధ్యాయులను సన్మానించి, వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... "గురువు ఓ దీపస్తంభం లాంటివాడు. విద్యార్థి జీవితాన్ని వెలుగుల బాటలో నడిపించే శక్తి ఉపాధ్యాయునిలోనే ఉంది. గురువు మానవ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తారు. ఉపాధ్యాయులను గౌరవించటం అంటే జ్ఞానాన్ని గౌరవించటమే," అని అన్నారు. విద్యార్థులతో జరిగిన సంభాషణలో ఆయన చదువుతో పాటు జీవిత విలువలు, లక్ష్య నిర్ణయం, సమాజ సేవపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "జీవితంలో విజయం సాధించాలంటే కృషితో పాటు సత్ప్రవర్తన, సామాజిక బాధ్యతలపై అవగాహన అవసరం అని విద్యార్థులకు పుస్తకాలతో పాటు భారతదేశ సంస్కృతి, పద్ధతులు నేర్చుకోవాలని నేను ఎంబిబిఎస్ చేసే రోజుల్లో నాకు కెమిస్ట్రీ అంటే నచ్చక పోయేదని తన కెమిస్ట్రీ గురువు సూచనల మేరకు చదివి యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంకు వచ్చానని మీరు కూడా తనల గురువుల సలహాలు, సూచనలు ఆచరస్తు చదువు పై శ్రద్ధ పెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొండి రాములు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించారన్న విషయం తెలుసుకొనివారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ పార్టీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్, టేకుల రాంరెడ్డి ఆడెపు రాఘవేందర్, జెనిగే శ్రీను, నౌసు దాసు, చెరుకూరి సురేష్, వనం రాజు, సంతోష్, రూపక్, శశిధర్ రెడ్డి, గోవర్ధన్, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన సారధి నగర్ మున్నేరు ముంపు ప్రాంత ప్రజలు



**అక్షర విజేత ఖమ్మం:**

స్థానిక 48వ డివిజన్ లోని పద్మావతి నగర్,వెంకటేశ్వర నగర్, గణేష్ నగర్, సారథి నగర్ ప్రాంత ప్రజలు గత మున్నేరు ప్రవాహంతో సర్వసం కోల్పోయి రోడ్డున పడిన పరిస్థితి!

వర్షాకాలం అంటేనే ఆ ప్రాంత ప్రజల గుండెల్లో భయభ్రాంతులను నెలకొంటున్న పరిస్థితుల్లో ఒకవైపు అసంపూర్తిగా ఉన్న మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంతోనే సతమతమవుతున్న తరుణంలో ప్రభుత్వ అనాలోచిత గోళ్ళ పాడు ఛానల్ ఆధునికరణతో ప్రభుత్వ ఆసుపత్రి, నుంచి మామిళ్ళగూడెం ప్రాంతాల మీదుగా వచ్చే మురుగునీరును క్రింది భాగానికి కాకుండా పై ఎత్తు ఎఫ్ సి ఐ గోడౌన్ వైపు మళ్లించే దిశగా చేస్తున్న కాలువ నిర్మాణ పనుల వలన మున్నేరు వరద తోనే అతలాకుతలమైతున్న మా జీవన పోరాటానికి ఈ గోళ్లపాడు ఛానల్ నిర్మాణంతో మా ఇల్లు పూర్తిస్థాయిలో మునిగిపోయే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ముకుమ్మడిగా డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు గారి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక బై పాస్ రోడ్ పై వందలాది మంది నిర్వాసితులు కుటుంబ సమేతంగా మహిళలు, పిల్లలతో రోడ్డుపై నిరసన తెలియజేస్తూ ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ సమస్యపై తక్షణమే అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి పునరాలోచన చేసి ప్రజలకు న్యాయం చెయ్యాలని న్యాయం చేయకపోతే వేరాదిమందితో భవిష్యత్తులో రోడ్డుపై బైఠాయించి నిరాహార దీక్షలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించినారు . ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, మధు, మోటే కుమార్, తోకల ప్రభాకర్,ఆకుల సత్యం, నిమ్మల నవీన్, బ్యాటరీ గౌస్, ఎలక్ట్రీషియన్ గౌస్,చేతి శ్రీను, ఉపేందర్, ప్రభాకర్, సాగర్ అయ్యగారు విజయ్,రామకృష్ణ,వెంకటేష్, గురుస్వామి, వీర స్వామి, మేరీ శారద,వేలాది మంది నిర్వాసితులు పాల్గొన్నారు.



# గ్రామ దేవత శ్రీశ్రీ ఫోచమ్మ తల్లి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా యార వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా నర్రె మల్లేష్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

యాచారం మండలం గడ్డమల్లయ్య గూడ గ్రామ దేవత శ్రీశ్రీ ఫోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం పూర్తికావస్తునందున ఆదివారం ఆలయ నూతన కమిటీని గ్రామ ప్రజల ఆమోదంతో ఏనుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా యార వెంకటేష్, ఉపాధ్యక్షులు దండు యాదయ్య, వరికుప్పల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి నర్రె మల్లేష్, సహా కార్యదర్శులు గౌర లక్ష్మణ్, గౌర జంగయ్య, కోశాధికారి బొడ్డు భాషయ్య, కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి రవీందర్ రెడ్డి, బొడ్డు శ్రీశైలం, అచ్చన బీరప్ప ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు యార వెంకటేష్ మాట్లాడుతూ నమ్మకంతో గ్రామ ప్రజలు గుడి బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరమని ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారంతో తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మండల, గ్రామ,బూతు స్థాయి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలి.**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ మండలంలోనూ త్వరితగతిన మండల స్థాయి గ్రామస్థాయి బూతు స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత పేర్కొన్నారు

గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా మహిళా ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని గ్రామాలలో పూర్తిస్థాయిలో అమలయ్యేందుకు మహిళలు కృషి చేయాలని ఆమె సూచించారు.స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్వయం ఉపాధి కోసం అనేక అవకాశాలు ఉన్నాయని వినియోగించుకోవాలని ఆమె అన్నారు.గ్రామాలలో ముందుకెళ్లాలంటే ముందుగా కమిటీలు పూర్తి చేసుకోవాలని కమిటీల ఏర్పాటు పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని సూచించారు.రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘాలకు ప్రధాన పాత్ర ఉంటుందని ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలని ఆమె కోరారు.కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి మహిళకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవ అనిత, చిన్నంబావి అధ్యక్షురాలు అనూష, ఆత్మకుర్ అధ్యక్షురాలు విజయ, వనపర్తి మాజీ కౌన్సిలర్లు, రమాదేవి పద్మ, విజయ లక్ష్మి, జయసుధ, సత్యమ్మ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో గురుపౌర్ణమి ఉత్సవం

**క్షర విజేత ఖమ్మం:**



గురుపౌర్ణిమను పురస్కరించుకొని దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఘనంగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ ని విద్యార్థులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు గురువుల ప్రాముఖ్యతను వివరించారు. గురువు ఒక దిశా నిర్దేశకుడు మాత్రమే కాకుండా, విద్యార్థి జీవితాన్ని మారుస్తున్న మార్గదర్శకుడని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ, "గురువు అంటే కేవలం విద్య బోధించేవాడు కాదు. జీవితం లో విలువలు, క్రమశిక్షణ, నైతికతలను బోధించే ప్రేరణాత్మక శక్తి కూడా. విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో గురువు పాత్ర అత్యంత కీలకం," అని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత, దుండిగల్ :**

గురు పౌర్ణమి సందర్భంగా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం కిష్టాయిపల్లి గ్రామంలో వావిలాల పీఏసీఎస్ వైస్ చైర్మన్, ఆలయ ధర్మకర్త సందయ్యగారి విద్యానంద్ రావు ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన గురు పౌర్ణమి వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఇంద్రసేనా, నాయకులు శ్రీశైలం, మల్లేష్, చరణ్,మరియు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మదనానంద సరస్వతి స్వామి ఆశీస్సులు పొందిన ప్రశాంత్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట**

పవిత్ర గురుపౌర్ణమి సందర్భంగా రంగంపేట పీఠాధిపతి ఆశ్రమంలో గురువారం ఉదయం శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారిని పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి దర్శించుకొని ఆశీస్సులు పొందారు.

## 'ఆయిల్ పామ్' రైతులకు



## బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేత

**అక్షర విజేత, నిజామాబాద్, ప్రతినిధి :**

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ బాషా గురువారం బైబ్యాక్ ఒప్పంద పత్రాలు అందజేశారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతులకు ప్రీ యునిక్ కంపెనీ తరపున ఈ పత్రాలను అందించారు. లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్నివిధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 5600 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని, ఈ సంవత్సరం 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చేతికి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి జి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో దేవరకొండ బీసీ సంక్షేమ నాయకులకు ఘణ సన్మానం.

**అక్షర విజేత దేవరకొండ**



# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం

**గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు**
**స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం తథ్యం.**
**ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం**
**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ మండలంలోని తాటికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా రైతన్నల సంక్షేమం కోసం 9 రోజుల్లో 9 వేల కోట్లు పెట్టుబడి సాయాన్ని అందించింది మన ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు.పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఆశీర్వాదం మరింత ప్రోత్సాహాన్నిస్తుంది అని తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ నెల 14 వ తేదీన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీద అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం శ్రీకారం చుట్టబోతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు,అధికారులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బిసి ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో పత్రికా సమావేశం

**-15న ఇందిరా పార్క్ వద్ద బీసీ బిడ్డలతో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం.**
**-42% బీసీల రిజర్వేషన్ చట్ట బద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.**
**-రాష్ట్ర ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్**




**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో (బీసీపీఫ్ )బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం లో రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర సర్పంచుల సంఘం నాయకులతో కలసి ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం లో రాష్ట్ర ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ . రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దేవి రవీందర్ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు నేడు ఖమ్మం జిల్లాలో ఎంపీటీసీల సంఘం, సర్పంచుల సంఘం, స్థానిక కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు లో పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ-నేడు 10 వ తేదీన జరిగే క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్- స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీ సీ లఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఎస్తమని చెప్పడం బీ సీ ల ను మోసం చేయడమే కాబట్టి 42% రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

1, 42 శాతం బీ.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి.

2, బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలి.

3.33 శాతం మహిళా రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలి

4. మాట తప్పి ఎన్నికలు జీ. ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బి సి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చ రిస్తున్నం

5స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42 బీసీలకుఅవకాశం ఇవ్వాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

6- పైన తెలిపిన డిమాండ్స్ ప్రభుత్వం అమలు చేయని పక్షాన పార్టీలకు అతీతంగా రాష్టం లోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధుల తో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 వ తేది న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలు వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాష్టం లోని అన్ని రాజకయపార్టీలు అన్ని సంఘాలు పెద్దయెత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాం అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ

కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్,ప్రణీల్ చందర్,సుర్వి యాదయ్య గౌడ్,దేవి రవీందర్,సుప్ప ప్రకాష్,వల్లూరి వీరేష్,నవీన్ సాగర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి**
**-సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**అక్షర విజేత ఖమ్మం:-**

సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చొప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు. ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం

**కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



**అక్షర విజేత ఖమ్మం:-**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన పత్రికా పాత్రికేయుల సమావేశంలో సి డబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, మాజి ఏ ఐ సి సి కార్యదర్శి, మాజి శాసనసభ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వ రరావు, ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గ ఇంచార్జి చక్కిలం రాజేశ్వరరావు, వైరా, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి దైదా రవీందర్,అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి పెసర మహిపాల్ రెడ్డి,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి,ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, టి పి సి సి ప్రధాన కార్యదర్శులు కట్ల రంగారావు,మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, టి పి సి సి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్,జెర్రిపోతుల అంజనీ కుమార్,కార్పొరేటర్ మహ్మద్ రఫీదాబేగం ముస్తఫా తదితర నాయకులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# పాపన్నపేటలో వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలు

**సర్వాంగసుందరంగా వివిధరకాల పూలతో సాయిబాబా ఆలయం అలంకరణ**
**బాబా కు క్షీరాభిషేకం విశేష వస్త్రాలంకరణ**





అక్షరవిజేత, పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేట లో గురుపౌర్ణమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. గురువారం ఉదయం శ్రీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పూజారి చెర్వుపల్లి విశ్వనాథ శర్మ అధ్యక్షతన వేదమంత్రోచ్చారణల మధ్య బాబా కు ఉదయం కాగడ హారతి, గణపతి పూజ,దత్తాత్రేయ స్వామి,రాధాకృష్ణుల స్వామి వారికి ప్రత్యేక పూజలు,సాయిబాబా స్వామి వారికి 108 లీటర్ల పాలతో అభిషేక విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించారు. అనంతరం సాయిబాబా కు వస్త్రాలంకరణ చేసి, వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. సాయిబాబా కు అర్చకులు విశ్వనాథ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబా కు హారతి ని నివేదించారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో సర్వాంగసుందరం గా అలంకరించారు. పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తి శ్రద్ధలతో సాయిబాబా ను దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. బాబా ను దర్శించుకున్న భక్తులకు ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలని అందజేసి, బాబా అనుగ్రహాన్ని అందజేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో టి. రవీందర్ గౌడ్, గజావాడ రాజేశ్వర్, నిట్టూరి నిటలాక్షప్ప, బీకొండ రాములు, డి కిషన్ రెడ్డి, బెజగం విట్టలేశ్వర్ , చీనూరి రాములు, మాజీ సర్పంచ్ టి గురుమూర్తి గౌడ్, ఎంపిటిసి మాజీ సభ్యులు ఆకుల శ్రీనివాస్,పోతేదార్ మల్లన్న, ఏడుపాయల మాజీ చైర్మన్ పి విష్ణువర్ధన్ రెడ్డి,కూకుట్లసత్యనారాయణ,యువజన సంఘాల సభ్యులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తమ తమ సేవలందించారు.

# కెరెల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**400 చదరపు అడుగుల కంటే తక్కువ 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలం ఉండరాదు**
**ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి**
**కేరెల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌండ్ల రేవన్ కుమార్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సద్వినియోగం చేసుకోవాలని కెరెల్లి పంచాయతీ కార్యదర్శి గౌండ్ల రేవన్ కుమార్ అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం ధరూర్ మండల పరిధిలోని కేరెల్లి పంచాయతీ కార్యదర్శి గౌండ్ల రేవన్ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు చింత కింది నరసింహులు, సంజం పూలమ్మ, పిల్లి కండ్ల రాములు, మోతూరి భీమయ్య, బాపనోళ్ళ మల్లమ్మ ఆధ్వర్యంలో బుడ్డ స్వరూప, పిట్టల లక్ష్మి ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి గౌండ్ల రేవన్ కుమార్ మాట్లాడుతూ, కెరెల్లి గ్రామపంచాయతీకి మొత్తం 35 ఇండ్లు మంజూ రయ్యాయని, అందులో 24 ఇండ్లకు ప్రొసిడింగ్స్ అందజేశామని, 13 ఇండ్లకు గ్రౌండింగ్ వేశామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు కొనసాగుతు న్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వస్తాయని స్పష్టం చేశారు. బేస్మిట్ పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత ఒక లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలు, మొత్తం 5 లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన లబ్ధిదారులకు బిల్లులు రావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొత్తపల్లి దయాకర్ రెడ్డి, బిల్లపాటి నాగిరెడ్డి, కొత్త కాపు చెన్నారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న ఖమ్మం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థిని



అక్షర విజేత ఖమ్మం:

కాకతీయ యూనివర్సిటీ వరంగల్ 23వ స్నాతకోత్సవ సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో ఎంఏ తెలుగు చదివిన భూక్య ప్రమీల అనే విద్యార్థికి తెలుగు విభాగంలో బంగారు పతకాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సమాజంలో మార్గదర్శకులుగా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందు కు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ చేకూరి రమేష్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు మరి యు అతిథి అధ్యాపకులు పేరెల్లి శ్రీను మరియు డాక్టర్ రామారావు గంజికుంట్ల పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన 164 సర్వే నంబర్‌లో గల భూమి

**164 సర్వే నంబర్ లో గల భూమిని అమ్మ రాదని, కొన రాదని సూచిక బోర్డు ఏర్పాటుచేసిన రెవెన్యూ అధికారులు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి గ్రామ రెవెన్యూ శివారు నందు సర్వే నంబర్ 164 ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయినట్టు సమాచారం మేరకు తాసిల్దార్ వికారాబాద్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టగా ఇట్టి ప్రభుత్వ భూమి యందు కొత్రేపల్లి గ్రామానికి చెందిన శంకరి యాదగిరి తండ్రి రామచంద్రయ్య, ఇతరులు ఇట్టి భూమిలో అన్యాక్రాంతముగా స్వాధీనంలో ఉన్నారనీ రెవిన్యూ అధికారులు తెలిపారు. ఇట్టి భూమిని తహసిల్దార్ ఆదేశాల మేరకు స్వాధీన పరుచుకొని రెవిన్యూ అధికారులు హెచ్చరిక సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.

# కంటోన్మెంట్ వార్డు1లో రూ.60 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 1 లో రూ.60 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పవన్ విహార్ కాలనీ, నేతాజీ నగర్, చిన్నతోకట్టు, నక్కల బస్తీ ప్రాంతాలలో ఓపెన్ నాలా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భం గా బోర్డు నామినేటెడ్ మెంబర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ మొదలవుతున్న నేపథ్యంలో కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా, నాణ్యంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులతో ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కాలనీల్లో నివాసితులకు ఊరట లభిస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపకుని కి సహకరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి ఆమె కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



# నగరంలోని కల్లుడిపోల్లో ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

**కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ నగరంలోని 1,2,3 నంబర్ల కల్లు డిపోల్లో గురువారం ఎక్సైజ్ విభాగం అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు చేశారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఎన్ ఫోర్సుమెంట్ సిఐ స్వప్న నేత్రుత్వంలో డిపోలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కల్లు డిపోల్లో ముఖ్యంగా కల్లు తయారీ విధానం పరిశుభ్రత నాణ్యతకు సంబందించి పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. కల్లు వినియోగదారులకు సురక్షితమైన కల్లును సరఫరా చేయాలని డిపోల నిర్వాహకులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలో ప్రస్తుతం దాదాపు 8600 చెట్లు ట్యాపింగ్ కు అనుమతించడం జరిగిందని, వాటిలో 46 మంది ముస్తేదారులు కల్లు గీసేందుకు అనుమతిపొందారని అధికారులు తెలిపారు. అయితే అక్రమ కల్లు సరఫరా, కల్తీకల్లు అమ్మకాలు జరిపితే సహేంచేది లేదని ఎక్సైజ్ అధికారులు నిర్వాహకులను హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉపాధ్యాయులకు ఆదేశించారు.గురువారము వికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామము లోని అంగన్వాడి సెంటర్ ను, జిల్లా పరిషత్ హై హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు, ప్రతి రోజు సెంటర్ కు వస్తున్నారా, పిల్లలకు గుడ్లు, పాలు ఇస్తున్నారా, బాలమృతం ఫ్లష్ ఇస్తున్నారా, వికలాంగులు, తీవ్ర మైన, అతితీవ్రమైన పోషక లోపం ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్ ను పరిశీలించారు. పిల్లలకు యునిఫామ్స్ వేసి, చార్ట్ పై రాసి పిల్లల్లతో చదివించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లో చదువుతున్న పదవ తరగతి, ఎనిమిదవ తరగతి క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థిని ,విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు.ఇంగ్లీష్ , హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి పోయెమ్స్ చదివించారు. ఈ సందర్భంగా 8 వ తరగతి విద్యార్థులకు ఉపాద్యాయుడు బోధిస్తున్న విధానాన్ని వీక్షించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉండే గదులను, మరుగు దొడ్లను కలెక్టర్ పరిశీలించారు. వంట గదినీ ,కొత్తగా నిర్మాణమైన డైన్నింగ్ హాలు ని పరిశీలించి, వంట తయారు చేసే విధానాన్ని స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, స్టోర్ రూం లో ఉన్న బియ్యం ను, వంట సరుకులను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారము బోజనము అందించాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలన్నారు.పాఠశాలలలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎం ఇ ఓ బాబు సింగ్, ప్రదాన ఉపాద్యాయుడు శివ కుమార్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, తదితరలు ఉన్నారు.

# అల్వాల్ శ్రీరాంనగర్ సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

అల్వాల్ శ్రీరాంనగర్ కాలనీలోని సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి, వ్యాస పౌర్ణమి సందర్భంగా గురువులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వేదవ్యాసుడి జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను సన్మానించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి 134వ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజకీయ, సామాజిక రంగాల్లోని ప్రముఖుల్ని, సేవకుల్ని ఒకే వేదికపైకి ఆహ్వానించి కమిటీ ఘనంగా సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎంఆర్ కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు (మెట్రోపాలిటన్ కోర్టు, నాంపల్లి), డింకరన్ (అడ్వొకేట్, సామాజిక సేవకులు), సుధర్శన్ (జనపద గాయకుడు), సామ్ ప్రసాద్ (అల్వాల్ కట్ట మైసమ్మ దేవాలయం ధర్మకర్త), మల్లికార్జున్ గౌడ్ (బీజేపీ రాష్ట్ర కన్వీనర్), విజయశాంతి (134వ డివిజన్ మాజీ కార్పొరేటర్), సుర్జీత్ కౌర్ (గురుద్వారా అధ్యక్షురాలు), కాంతి లాల్ (రేషన్ డీలర్), రాజా సంజయ్ సంచార్ (మహారాజ కిషన్ ప్రసాద్ వారసుడు), ప్రసన్న (అల్వాల్ సీఐ), శ్రీనివాస్ రెడ్డి (మున్సిపల్ కమిషనర్), డా. నరేందర్ రెడ్డి, అడ్వొకేట్ రవీందర్ రెడ్డి, జీవన్ (యాప్రాల్ మాజీ ఛైర్మన్), శంకర్, బబ్లు, కె. కృష్ణ, వరలక్ష్మి, రాకేష్, అరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు అల్వాల్ పోలీసు అధికారులను కూడా ఘనంగా సత్కరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కట్ ఫ్రూట్స్, తాజా కూరగాయలతో ప్రత్యేక అలంకరణలు ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది జరుపుకునే ఈ వేడుకలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# చక్కని చేతిరాత అందరికీ సాధ్యమే

**విద్యార్థులు బాల్య దశ నుండే అందమైన చేతిరాతను అలవర్చుకోవాలి**
**మండల విద్యాధికారి వెంకటరాములు**

అక్షర విజేత గజ్వేల్:

విద్యార్థులకు అందమైన చేతి రాతను అందించడానికి మర్కూక్ మండలం దామరకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిద్దిపేట జిల్లా యందు ప్రముఖ చేతిరాత మోటివేషనల్ స్పీకర్ అజాద్ అహ్మద్ సిద్దిపేట వారిచేత ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం రోజు ఏర్పాటు చేయటం జరిగింది.దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక మండల విద్యాధికారి వెంకట రాములు హాజరై విద్యార్థులు అందమైన చేతిరాతను బాల్య దశ నుండే అలవర్చుకున్నట్లయితే వారి పరీక్షల యందు మంచి మార్కులు తెచ్చుకోవడమే కాకుండా,వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి జీవితం లో మంచి ఉన్నత స్థితిలోకి ఎదుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి,ఉపాధ్యాయులు కేశవరెడ్డి,సుభాష్ చందర్,వెంకట నర్సింహ రెడ్డి,చిన్న బ్రాహ్మయ,పుస్పలత,జయ శ్రీ,మణిమాల,రాజిరెడ్డి,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు కవిత విద్యార్థులు పాల్గొన్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com